# వండర్ ల్యాండ్ - అమెరికా నానీలు

సబ్బని లక్ష్మీనారాయణ



# వండర్ ల్యాండ్ - అమెరికా నానీలు

*ఆకాశములో*
*విహరిస్తూ*
*తూనీగలా వచ్చాను*
*నీ కోసం అమెరికా !*

*అమెరికా*
*ఏమి దేశమిది !*
*సుందర దేశమిది !*
*అద్భుత దేశమిది!*

*ఇక్కడ రోడ్ల మీద*
*మనుషులు తక్కువ*
*చీమల బారుల్లా*
*కార్లు ఎక్కువ*

*ఇక్కడి ఇండ్లేమిటీ*
*చూడ చక్కగా*
*చెక్కతో కట్టినవైనా కూడా*
*దృఢంగా , బలంగా.*

రంభ, మేనక,
ఊర్వశి, తిలోత్తమలు
ఎక్కడో లేరు
లాస్ వేగాస్ లోనే !

లాస్ వేగాస్
నగరం నిద్దుర పోదు
రాత్రి , పగలూ
ఒక్కటే ఇక్కడ !

ఆడు, పాడు, తిను, తాగు
బతుకొక జూదం
లాస్ వేగాస్ కసినో
ఒక అగాధం.

అంతస్తుల భవనాలు
ఆభరణాలు
లాస్ వేగాస్
జిలుగు వెలుగులు

ఇక్కడ రోడ్లెంబడి
దుకాణాలుండవు
దుకాణాలు కాదు
సముదాయాలుంటాయి

ఇక్కడ రోడ్లెంబడి
ఇండ్లు ఉండవు
ఇండ్ల సముదాయాలు
వేరుగా ఉంటాయి

ఇండ్లు, దుకాణాలు
కట్టడం కాదు
కార్లకు పార్కింగ్ ప్లేస్
ఉంచడం ముఖ్యం

వాల్మార్టులు, హోల్ఫూడ్స్
కాస్కోలు, సామ్ క్లబ్ లు
వస్తు సముదాయ
దుకాణాలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Wonderland+America+Nanilu**

* * *